మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలి

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

మదర్ థెరిస్సా విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ

అచ్చంపేటటౌన్, డిసెంబర్ 30: మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ అన్నారు. శనివారం ఆయన పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మదర్ థెరిస్సా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వీలైనంత త్వరగా కనీస సౌకర్యాలు అందిస్తానని, తరగతి గదులను పునఃనిర్మాణం చేయిస్తానని అన్నారు. అనంతరం కేక్ కట్‌చేసి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రభువర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్‌గౌ రీశంకర్,క ళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

తిమ్మాజిపేట, డిసెంబర్ 30: మండలంలోని అప్పాజిపల్లిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.. లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి నర్సన్నగుట్టపైకి రెండోదారి ఏర్పాటుకు శనివారం భూమిపూజ నిర్వహించారు. వారాంతపు పూజల అనంతరం స్వామివారి ఆలయం ఎదురుగా రోడ్డు నిర్మాణానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం కొండపైకి ఒకే రోడు ఉందని, వాహనాలు కిందికి దిగేందుకు కొత్తరోడ్డు ఉపయోగంగా ఉంటుందని ఆలయ కమిటీ కార్యదర్శి రాంచంద్రారెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ నాటికి మట్టి రోడ్డును సిద్ధం చేస్తామని, తర్వాత సీసీ రోడ్డు వేయిస్తామని తెలిపారు. అలాగే మరోవైపు గుట్టపైకి మెట్లమార్గాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాందేవ్‌రెడ్డి, గుమ్మకొండ సర్పంచ్ సత్యంయాదవ్, ఎల్లారెడ్డి, మహిపాల్, అంజిరెడ్డి, శంకర్‌రావు, సాయిశంకర్,న ర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడమే లక్ష్యం

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 30 : పేదలకు సేవచేయడమే తమ లక్ష్యమని క్విద్మత్‌ఆవామ్ సొసైటీ ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సేవా సంస్థ ద్వారా 2023 వార్షిక సంవత్సరంలో వితంతవులు, వృద్ధులు, నిరుపేదలు, ప్రమాదంలో గాయపడిన వారిని కాపాడడం, అవసరమైన వారికి రక్తదానం ఇతరత్రా బాధితులను కుల మతాలకతీతంగా రూ.లక్షా 60వేల సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌస్, సాలం, రమీజ్ తదితరులు ఉన్నారు.

విద్యాభివృద్ధికి ప్రతిఒక్కరూ తోడ్పాటునందించాలి

వెల్దండ, డిసెంబర్ 30 : విద్యాభివృద్ధి కోసం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం పెద్దాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి సహకారంతో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌రెడ్డి పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. హెచ్ఎంచ ంద్రునాయక్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

అందుబాటులో వరి విత్తనాలు

వంగూరు, డిసెంబర్ 30 : కృషి వ్యవసాయ విజ్ఞాన కేంద్రం పాలెంలో వరి దొడ్డు రకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి తనూజ శనివారం ప్రకటనలో తెలిపారు. దొడ్డు రకం జేజీఎల్ 24423 ఫౌండేషన్ విత్తనాలు కేజీ ధర రూ.44 కావల్సిన రైతులు కృషి వ్యవసాయ విజ్ఞాన కేంద్రం పాలెంలో సంప్రదించాలని సూచించారు.

హాస్టల్ విద్యార్థులకు స్వెటర్లు పంపిణీ

కొల్లాపూర్, డిసెంబర్ 30: పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ'ఏ, బాలుర వసతిగృహంలో ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన స్వెటర్లు, మంకీ క్యాంపులు, పారగాన్ చెప్పులను విద్యార్థులకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పసుల సత్యనారాయణయాదవ్ శనివారం పంపిణీ చేశారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వసతి గృహం సిబ్బంది నారమ్మ, గుంతమ్మ పాల్గొన్నారు.

SDM COLLEGE OF LAW
(Affiliated by Palamuru university & Bar Council of India)
Plot No. 39-34 & 39-35, Peerlagutta,Wanaparthy, Wanaparthy District ,Telangana State -509103.
Register here for spot admissions : https://lawcetadm.tsche.ac.in/spot/info/index?cc=sdml
SPOT ADMISSIONS
Submit Spot Admission Registration Form in the college before **2 pm of 11-01-2024.** Allotment List will be displayed at **5 pm on 11-01-2023** and the reporting for admission at the college for spot admissions as per rules issued by Government, is before **2 pm of 12-01-2023.**
TSLAWCET -2023/ TSPGLAWCET -2023 qualified candidates are requested to attend with all the original certificates. Allotment of the following shall stand cancelled in case they do not report for the admission on or before **10-01-2023.**
SPOT ADMISSIONS FOR LLB -3 Years & BA LLB -5 Years are
For Admissions:
CONTACT NO : (L)08545- 232356, (M)9989378085

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

లీజుకు ఇవ్వబడును
★ఎదిర, యేనుగొండ 60 ఫీట్ రోడ్డుపై NALA అనుమతి పొందిన 2 ఎకరాల భూమి కమర్షియల్ లీజుకు ఇవ్వబడును, సంప్రదించండి: Cont: **9182290131**
NT-MBNR

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

OWN BUSINESS OFFER

★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడితోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మనెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

రైస్‌మిల్లర్లపై కేసులు తప్పవు

- సీఎంఆర్ బియ్యాన్ని సకాలంలో ఎఫ్‌సీఐకి అందించాలి
- జాప్యం చేస్తున్న వారిని అధికారులు గుర్తించాలి
- అధికారుల సమీక్షలో కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 30: సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సకాలంలో అం దించకుండా జాప్యం చేస్తున్న రైస్‌మిలర్లపై పీ డీ యాక్ట్ నమోదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీ ప్రక్రియపై మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం సేకరించిన ధాన్యం తీసుకున్న మిల్లర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారులు ఆయా రైస్ మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన ధాన్యం నిల్వలు విజిలెన్స్ తనిఖీ చేసి, నిల్వల్లో వ్యత్యాసం వచ్చిన మిల్లర్లపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో సీఎంఆర్ పెండింగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కల్వకుర్తి లక్ష్మీ వెంకట నరసింహస్వామి పారాబైడ్ రైస్‌మిల్ ఇప్పటి వరకు ఒక ఏసీకే కూడా ఎఫ్‌సీఐకి అందించకుండా 13 ఏసీకేలు పెండింగ్‌లో ఉండడంతో కేసు నమోదు చేయాలని ఆదేశించారు. సీతారామాంజనేయ ఇండస్ట్రీస్ గుడిపల్లి 162 ఏసీకేలు పెండింగ్ ఉండడం, 50శాతం పెండింగ్ ఒకేమిల్లులో ఉండడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనిఖీలు నిర్వహించి ధాన్యాన్ని పరిశీలించాలని కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో పది రైస్ మిల్లుల వద్ద పెండింగ్‌లో ఉన్న 324 ఏసీకేలను ఎఫ్‌సీఐకి అందించకపోవడంపై ప్రశ్నించారు. 2022-23 యాసంగి, వానాకాలం సీజన్ కింద 92,897 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అందించాల్సి ఉండగా 43,064 మెట్రిక్ టన్నులే అందించారని, 49,833 మెట్రిక్ టన్నులు ఇంకా అందాల్సి ఉందన్నారు. చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా 15 రోజుల్లో వందశాతం బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అందిస్తామని కలెక్టర్‌కు మిల్లర్లు హామీ ఇచ్చారు. గతంలోని డిసెంబర్ 30 వరకు డెడ్‌లైన్ విధించిన విషయాన్ని కలెక్టర్ గుర్తుచేశారు. అధిక శాతం పెండింగ్‌లో ఉంచుకున్న మిల్లర్ల నుంచి ఇతర మిల్లర్లకు ధాన్యాన్ని బదలాయించాలనిఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి స్వామికుమార్, డీఎంసివిల్ సప్లయ్ బాలరాజు, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరి రమేశ్, అసోసియేషన్ కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

మిల్లర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

రోజువారి లక్ష్యాలను పూర్తి చేయాలి

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 30: రైస్ మిల్లర్లు, వారికి కేటాయించిన రోజు వారి లక్ష్యాలను మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం, రోజువారిగా టార్గెట్ పూర్తి చేసేలా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి, కమిషనర్‌లతో కలిసి రాష్ట్ర సచివాలయం నుంచి కలెక్టర్లు, పౌర సరాఫరాల శాఖ అధికారులతో సీఎంఆర్ వానాకాలం, యాసంగి(2022-23)పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైస్ మిల్లర్లు ధాన్యం తీసుకొని మిల్లింగ్ చేయకుండా ఎఫ్‌సీఐకి ఇవ్వాల్సిన ధాన్యం ఇవ్వకపోవడానికి గల కారణాలను మంత్రి సమీక్షించారు. డిసెంబర్ 31 వరకు రాష్ట్రం నుంచి దాదాపు 28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎఫ్‌సీఐకి ఇవ్వాల్సి ఉందని, తద్వారా ప్రభుత్వానికి రావాల్సిన డబ్బులు ఆగిపోయాయనిచ వెంటనే అందించాలని కలెక్టర్లకు సూచించారు. కలెక్టర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, ఎస్‌వో స్వామి కుమార్, డీఎం సివిల్ సప్లయ్ బాలరాజ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నాగమణి పాల్గొన్నారు.

రాజీనే రాజమార్గం

కల్వకుర్తి మున్సిఫ్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి

కల్వకుర్తి, డిసెంబర్ 30 : రాజీమార్గమే రాజమార్గమని సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి అన్నారు. శనివారం మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో న్యాయమూర్తి కావ్య పాల్గొన్నారు. లోక్‌అదాలత్‌లో సివిల్ క్రిమినల్ కేసులతో పాటు బ్యాంకుల్లో వన్‌టైం సెటిల్‌మెంట్ కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు శ్రీదేవి, కావ్య మాట్లాడుతూ రాజీ ధోరణి కనబర్చి కేసుల పరిష్కారంలో చూపిన ఇరు వర్గాలను అభినందించారు. కార్యక్రమంలో న్యాయమూర్తి చార్లెస్, లక్ష్మణశర్మ, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, సీఐ ఆంజనేయులు, ఎస్సై రమేశ్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 30: రాజీ పడదగిన కేసులకు లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం లభిస్తుందని చైర్మన్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సేషన్ న్యాయమూర్తి రాజేశ్‌బాబు అన్నారు. అత్యధికంగా జిల్లావ్యాప్తంగా 10,586 కేసులు పరిష్కరించామని, కోర్టు జరిమానాల ద్వారా రూ.91,83,448లు సమకూరాయని తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టు హాల్‌లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్‌కర్నూల్ న్యాయమూర్తి సబిత మాట్లాడుతూ రూ.3 లక్షల కంటే తక్కువ ఆదాయం గల కక్షిదారులు లోక్ అదాలత్ పథకం ద్వారా సత్వర న్యాయం పొందవచ్చన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.మౌనిక మాట్లాడుతూ సత్వర న్యాయం కోసం లోక్‌అదాలత్‌లో ఉచిత న్యాయసేవలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ పర్వతాలు, సూపరింటెండెంట్ దేవిక ఉన్నారు.

898 కేసులు పరిష్కారం

కొల్లాపూర్, డిసెంబర్ 30: జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం కొల్లాపూర్ కోర్టులో 898కేసులు పరిష్కారమయ్యాయని న్యాయమూర్తులు ఆర్వీఎస్ఎస్ మిథున్ తేజ, జ్యోత్స్నగుంటి తెలిపారు. కార్యక్రమానికి లోక్ అదాలత్ న్యాయవాదులు, కానిస్టేబుల్స్ కక్షిదారులు హాజరయ్యారు.

నాగర్‌కర్నూల్: లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న జిల్లా జడ్జి రాజేశ్‌బాబు

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

జాతీయస్థాయికిఎం పికైనవిద్యా ర్థులతో ఉపాధ్యాయులు

- ముగిసిన మల్లఖంబు పోటీలు

చారకొండ, డిసెంబర్ 30 : మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో 67వ రాష్ట్రస్థాయి మల్లఖంబు టోర్నమెంట్ క్రీడలు రెండు రోజులపాటు నిర్వహించి శనివారం అట్టహాసంగా ముగిశాయి. పోటీలో ఉమ్మడి మహబూబ్‌నగర్, మెదక్, రంగారెడ్డి, హైదరాబాద్, నల్లగొండ తదితర జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. మల్లఖంబ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, పీఈటీ అంజయ్య మాట్లాడుతూ చారకొండ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సిద్దు అండర్-14 విభాగంలో, అండర్-17 విభాగంలో రాము, కల్వకుర్తికి చెందిన అనూశ్రీ అండర్-17 విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. అదేవిధంగా మొదటి స్థానంలో హైదరాబాద్, రెండోస్థానంలో మెదక్ జిల్లాకు చెందిన క్రీడాకారులు సత్తా చాటినట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు జనవరి 8 నుంచి 12 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయినిలో నిర్వహించే క్రీడల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులకు డీఈవో గోవిందరాజులు, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పాండు, జిల్లా ఎస్‌పీసీ కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డిలు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పథకాలకే దరఖాస్తు చేసుకోవాలి

- కలెక్టర్ ఉదయకుమార్
- కొనసాగుతున్న దరఖాస్తులు

వనపట్లలో దరఖాస్తుల స్వీకరణను పరిశీలిస్తున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 30: ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రజాపాలన కా ర్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ మండలంలోని వనపట్ల, నాగర్‌కర్నూల్ పట్టణంలోని 4వ, 5వ వార్డుల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ ఉదయ్‌కుమార్ శనివారం పరిశీలించారు. స్టాళ్లను సందర్శించి దరఖాస్తుల ను కలెక్టర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాపాలన కార్యక్రమా న్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో కోటేశ్వర్, మున్సిపల్ కమి షనర్ యాదయ్య, సర్పంచ్ రజిత, మన్యపు రెడ్డి తదితరులు ఉన్నారు.

వెల్లువెత్తుతున్న దరఖాస్తులు

అమ్రాబాద్, డిసెంబర్ 30 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో అర్హుల నుంచి ప్రజాపాలన దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని వటవర్లపల్లి, సార్లపల్లి, మాధవానిపల్లి, వెంకటేశ్వర్ల బావిలో ఎంపీడీవో రామ్మోహన్, ఎమ్మార్వో శ్రీకాంత్ గ్రామ పంచాయతీల్లో, అలాగే పదర మండలంలోని ఇప్పలపల్లిలోని ఎంపీడీవో శంకర్‌నాయక్, దాదాపు 10కౌంటర్లను ఏర్పాటు చేశారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, డిసెంబర్ 30 : ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన, స్వీకరణ సాగుతోంది. మండలంలోని జకినాలపల్లి, రాంరెడ్డిపల్లి, ఊర్కొండ, ఊర్కొండపేట, గుడిగాన్‌పల్లి, మాదారంలో దరఖాస్తుల ప్రక్రియ శనివారం కొనసాగింది. జకినాలపల్లిలో సర్పంచ్ అనిల్ రెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, డిసెంబర్ 30 : ప్రభుత్వం పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బొల్లంపల్లి సర్పంచ్ అపర్ణ, అజిలాపూర్ సర్పంచ్ కాలె లక్ష్మమ్మ వెంకటేశ్, కుందారంతండా సర్పంచ్ కవితా, ఎంపీటీసీలు చల్లా వెం కట్ రెడ్డి, కేశమోని లక్ష్మమ్మలు అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివా సులు, తాసీల్దార్ రవికుమార్, సూపరింటెండెంట్ మోహన్ లాల్, ఏపీవో ఈశ్వర్ జీ, రాములునాయక్, దేవేందర్‌గౌడ్ ఉన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 30 : మండలంలోని తాండ్ర, గుండూరు గ్రామాల్లో శని వారం దరఖాస్తుల పరిశీలన కొనసాగుతోంది. తాండ్రలో ఆర్డీఓ శ్రీను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆం జనేయులు, తాసీల్దార్ ఇబ్రహీంలు తెలిపారు.

అమ్రాబాద్ :మాధవానిపల్లిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

చారకొండలో..

చారకొండ, డిసెంబర్ 30 : అర్హులందరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏవో చిన్నహుస్సేన్ అన్నారు. శనివారం చారకొండ, గోకారం, చంద్రాయన్‌పల్లి, అగ్రహారంతండా, సారంబండతండా, జూపల్లి తదితర గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచులు ప్రశాంత్‌నాయక్, మాధవి, మల్లీశ్వరి, రాజునాయక్, ఎంపీవో వెంకటేశ్, ఏపీఎం బాలచందర్ పాల్గొన్నారు.

వంగూరులో..

వంగూరు, డిసెంబర్ 30 : పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి కోరారు. మండలంలోని కొండారెడ్డిపల్లి, తుమ్మలపల్లి, కోనాపూర్, అన్నారం గ్రామాల్లో శనివారం దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ రాజేశ్వరీ, కల్వకుర్తి ఆర్డీఓ శ్రీనులు కొండా రెడ్డిపల్లిలో దరఖాస్తులను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచులు పరశురాములు, అల్వాల్‌రెడ్డి, తాసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీఓ విజయభాస్కర్, ఎంఈవో శంకర్‌నాయక్, డీటీ వెంకటరమణ, చంద్రయ్య పాల్గొన్నారు.

కోడేరు మండలంలో

కోడేరు, డిసెంబర్ 30: మండల పరిధిలోని సింగాయిపల్లి, నర్సాయపల్లి, తీగలపల్లి. పసుపుల గ్రామాల్లో శనివారం మూడో రోజు 2,173 దరఖాస్తులు అందాయని ఎంపీడీవో బాలచంద్రసుజన్ తెలిపారు. తీగలపల్లిలో 563, సింగాయిపల్లిలో 485, నర్సాయపల్లిలో 570, పసుపులలో 555 వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలచంద్ర సుజన్, ఎంపీవో శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటటౌన్, డిసెంబర్ 30: అచ్చంపేట పట్టణంలోని వివిధ వార్డుల్లో దరఖాస్తులను స్వీకరించారు. 4వ వార్డు చింతల్‌బస్తీలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

బల్మూరు మండలంలో..

బల్మూరు, డిసెంబర్30: మండలంలో శనివారం మూడో రోజు 926 దరఖాస్తులు అందాయని ఎంపీడీవో దేవన్న, తాసీల్దార్ సలీ మొద్దిన్ తెలిపారు. గోదల్, బాణాల గ్రామాల్లో దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీవో చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

అన్నదానం నిలిపివేత

అచ్చంపేటటౌన్, డిసెంబర్ 30: మండల పరిధిలోని ఉమామహేశ్వర దేవస్థానంలో జనవరి 1వ తేదీన నూతన సంవత్సరం సందర్భంగా భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని, ఈ సందర్భంగా ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిలిపివేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కందూరు సుధాకర్, ఈవో శ్రీనివాసులు శనివారం ప్రకటనలో తెలిపారు. తిరిగి జనవరి 2న యథావిధిగా అన్నదాన కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. భక్తులు సహకరించాలని కోరారు.

జిల్దార్ తిప్ప ప్రాజెక్టుకు సాగు నీటికోసం సీపీఐ పోరాటం

కొల్లాపూర్, డిసెంబర్ 30 : మండల పరిధిలోని మొలచింతపల్లి సమీపంలోని జిల్దార్‌తిప్ప ప్రాజెక్టుకు కృష్ణానది నీటిని అందించే విషయంలో ప్రభుత్వాలు కాలయాపన చేస్తే సమరశీల పోరాటాలు తప్పవని సీపీఐ రాష్ట్ర సమితి నాయకుడు ఎస్ ఎండీ.ఫయాజ్ హెచ్చరించారు. శనివారం మొలచింతపల్లిలో పార్టీ నాయకుడు జంగం శివుడు అధ్యక్షతన పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. మొలచింతలపల్లి, నార్లాపూర్, ముక్కిడిగుండం గ్రామాలకు జీవనాధారమైన జిల్దార్ ప్రాజెక్టుకు యుద్ధప్రాతిపదికన సాగునీటిని అందించాలని ఫయాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సీపీఐ కార్యదర్శి తుమ్మల శివుడు, గోపాల్, నాయకులు పాల్గొన్నారు.

పశువైద్య కేంద్రం తనిఖీ

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 30: నాగర్‌కర్నూల్ మండలంలోని దేశిటిక్యాలలోని పశువైద్యశాలను జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డా. జి.వి.రమేశ్ శనివారం తనిఖీ చేశారు. రికార్డులను, ఎల్.ఎన్.టీ, ఎల్ ఎన్-2, మెడిసిన్ రికార్డులను పరిశీలించారు. రైతులతో సిబ్బంది పనితీరును, సీజనల్‌గా వచ్చే వ్యాధులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా సిబ్బంది సమయపాలన పాటించాలని, ఇచ్చిన టార్గెట్‌లు పూర్తి చేయాలని, సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా విధులు నిర్వహించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో వీఏపీ శ్రావణి, ఓఎస్ పుల్లయ్య ఉన్నారు.

సేంద్రియ సాగుతో అధిక దిగుబడి

బిజినేపల్లి, డిసెంబర్ 30: రైతులు సేంద్రియ పద్ధతిలో పంటలను సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పాలెంలోని కేవీకేలో మిరప, వరి, పప్పు ధాన్యం పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వరి, వేరుగనగ పంటలో పోషక యాజమాన్యం, సేంద్రియ వ్యవసాయంపై సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే శాస్త్రవేత్త శైల పప్పు ధాన్యం సాగుపై, ఉద్యానవన శాస్త్రవేత్త ఆది శంకర్ కూరగాయల సాగులో చీడపీడల యాజమాన్యం, అలాగే వరిసాగులో డ్రమ్ సీడింగ్ విధానం, నేరుగా వెదజల్లే పద్ధతిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రామకృష్ణ, శాస్త్రవేత్తలు రైతులు ఉన్నారు.

వృద్ధులకు వైద్య శిబిరం

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 30: రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ మండలం గగ్గలపల్లిలో వృద్ధులకు సంచార వైద్య శిబిరం నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో మాట్లాడు